జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 11 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



## సంఘ విద్రోహులు, నేరగాళ్ళ పై నిరంతరం నిఘా

- గాంధీనగర్ లో కార్డన్ సెర్చ్
- సరైన పత్రాలు లేని 56బైకు లు, 4ఆటోలు స్వాధీనం
- కె. రాజశేఖర్ రాజు






### పాలకులు సల్లంగుండా... సన్నబియ్యం తో ..

# కడుపు నింపుతుర్రు

- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు - వారితో కల్సి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సి శంకర్ నాయక్‌లు

మిర్యాలగూడ,ఏప్రిల్ 10, ( ప్రజాజ్యోతి ):- పాలకులు సల్లంగుండా... సన్న బియ్యం అందించి కడుపు నిండా తినేలా చేస్తున్రు.. అంటూ గ్రామాల్లో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు నిరుపేదల కడుపు నింపేందుక ు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూసన్నబియ్యం ఎలా ఉందని అడగడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తూ గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయే వాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నామని సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

-నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



## బాపూజీ, అంబేద్కర్ ల ఖ్యాతిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



## ప్రభుత్వం రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి




### ధాన్యం కొనుగోలు కేంద్రాలను ..

## సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,ఏప్రిల్10(ప్రజా జ్యోతి)** : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు .గురువారం అనుముల మండల పరిధిలోని



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)** ఉప్పలపాడు ఆకుల ముత్యం గౌడ్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు ముత్యం గౌడ్ పదవ తరగతి మిత్రుల సహకారంతో 22,500 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సునీత భాస్కర్ వీరస్వామి సత్యనరాయణ యాదగిరి రమేష్ అశోక్ అరుణ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ అధికారిగా ఎ.శైలజ బాధ్యతలు




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి)** మండల నూతన వ్యవసాయ అధికారిగా ఎ. శైలజ గురువారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో హైదరాబాదులోని రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో పనిచేస్తూ బదిలీపై వచ్చి భూదాన్ పోచంపల్లి నూతన ఏవోగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న కే.శైలజ రాజేంద్రనగర్ లోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏవోగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పాలకుర్తి శ్రీకాంత్.. జిల్లా టీం లీడర్**



**తుంగతుర్తి, ఏప్రిల్ 10,(ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. గురువారం నూతనకల్ మండల పరిధిలోని సోమ్లా తండాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలకు చేరువయ్యే విధంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా రైతు భరోసా,స్వయం సహాయక సంఘాలకు నిధులు, స్కిల్ యూనివర్సిటీలు,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, 500 రూపాయలకు వంట గ్యాస్,రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం వంటి ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత వడదెబ్బ తీవ్రత పైన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్,వెన్నెల నాగరాజు,మాగి శంకర్,పాక ఉపేందర్,మేడిపల్లి వేణు,మద్దిరాల మంజుల,సిరిపంగి రాధ,నెమ్మాది స్రవంతి,పోతరాజు శిరీష, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### యుటిఎఫ్ ఆధ్వర్యంలో కోదాడలో 13న ఉచిత కంటి వైద్య శిబిరం







**కోదాడ టౌన్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 13న ఆదివారం కోదాడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల బాయ్స్ హై స్కూల్ నందు నిర్వహించే మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లు తమ కుటుంబ సభ్యులు హెల్త్ కార్డుతో వచ్చినట్లయితే హైదరాబాద్ మెడివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులు పరీక్షలు జరిపి శాస్త్ర చికిత్సలు అవసరమైన వారికి హైదరాబాద్ లో అదే రోజు చికిత్స చేయించి ఉచితంగా వాహనం ద్వారా స్వస్థలాలకు పంపించడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, పెన్షనర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మార్కులు వద్దు... గ్రేడింగ్ ముద్దు

**- డి ఈ ఓ కు మెమోరాండం అందజేత**

**- బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.జలందర్ రెడ్డి**



**భువనగిరి,ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి, గ్రేడింగ్ విధానం లో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పగిడాల జలందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓ కు మెమోరెండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్ కు లబ్ధి చేకూరుతుందని అన్నారు.విద్యార్థులు ఇప్పటి వరకు గత సంవత్సరం గ్రేడింగ్ పద్ధతిని అనుసరించి అదేవిదంగా చదవడం జరిగింది,విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్ధతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయం,గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విదర్థులందరికి ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరూత్సహం చెందకుండా ఉంటారు.ఒకే జీపీఏ గా చూపించే వారిని ఇప్పుడు,మార్కుల రూపంలో వేస్తే విద్యార్థులు మానసిక ఆందోళన చెందుతారు. రాష్ట్ర లో బడ్జెట్ స్కూల్స్ ఎక్కువగా ఉన్నందున మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు.ప్రభుత్వం తీసుకు వచ్చిన జీవోను వెంటనే రద్దుచేసి,పాత పద్ధతిలోని గ్రేడింగ్ రూపంలో ఫలితాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గా ప్రసాద్,బట్టి రెడ్డి రవీందర్ రెడ్డి,తోటకూరి యాదయ్య, నోముల బస్వా రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుంది

**రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాయడమే**

**రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది**

**రాజ్యాంగ పరిరక్షణ కోసమే పాదయాత్ర**

**తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**



**కోదాడ టౌన్,ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు రెండు నియోజకవర్గాల సమన్వయకర్తగా కోదాడ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ముత్తినేని వీరయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తున్నారని రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాయడమే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను నెరవేర్చిందని ముఖ్యంగా మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని గత పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తిరిగి బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అరాచకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, మదర్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, బాబా, లక్ష్మీనారాయణ, నిరంజన్, సైదిబాబు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెరువు కట్టపై కంపచెట్లను తొలగిస్తాం

**వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు లేకుండా చూస్తాం**

**మున్సిపల్ కమిషనర్ రమాదేవి**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** కోదాడ చెరువు కట్టపై ఉన్న కంపచెట్లను తొలగించి ఉదయాన్నే వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు లేకుండా చూస్తామని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి తెలిపారు. గురువారం చెరువు కట్టపై కంప చెట్లు మొలిచి ఇబ్బందిగా మారడంతో ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావులు కమిషనర్ రమాదేవి దృష్టికి తీసుకువెళ్లడంతో వెళ్లి పరిశీలించారు. కోదాడ బాయ్స్ హై స్కూల్ నందు విద్యార్థులకు ఉదయం తెల్లవారుజామునే పాఠశాల ప్రారంభిస్తున్నందున వ్యాయామం చేసేందుకు ఎక్కడ కూడా స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యాయామం చేసే వారికి కోదాడ చెరువు కట్ట ఎంతో ఆహ్లాద భరితంగా ఉంటుందని ఉదయాన్నే సూర్యరష్మి తో పాటు చెరువు అందాలకు వాకింగ్, సైక్లింగ్ చేసే వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ రమాదేవి వీలైనంత తొందరగా మున్సిపల్ సిబ్బందితో పిచ్చి చెట్లు, కంపచెట్లను తొలగించి చెరువు కట్టను శుభ్రం చేసి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.



# ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల విడుదల చేయాలని డిగ్రీ పరీక్షలు బహిష్కరించిన కళాశాల యాజమాన్యాలు

**-ఫ్లీజ్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేసేదాకా**
**- కాలేజీలు తెరవబోమని కరాకండిగా ప్రభుత్వానికి తేల్చి చెప్పిన రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి**



**భువనగిరి,ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ రెడ్డి,పిలుపుమేరకు గత నాలుగు సం,రాలుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం వలన,2వ తారీకు నుండి 9వ తారీకు వరకు జరగవలసిన డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించిన విషయం తెలిసిందే అయినప్పటికీ నేటి వరకు,కూడా ఫీజు రీయంబ ర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను విడుదల,చేయకపోవడం వలన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల అసోసియేషన్ సభ్యులతో కలిసి వైస్ ఛాన్సలర్ కువినతి పత్రం అందజేసిన,మహాత్మా గాంధీ యూనివర్సిటీ సెక్రెటరీ దరిపల్లి నవీన్ కుమార్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ థీయరి,పరీక్షలను ఫీజు రీయింబర్స్మెంట్ వచ్చేవరకు నడపలేమని,భవనాల అద్దె చెల్లించే,పరిస్థితి కూడా లేదని భవన యజమానులు కళాశా లలకు,అద్దె చెల్లించలేదని తాళాలు వేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పుడున్న ఈ సంక్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ వచ్చేవరకు కళాశాలలో నడపలేమని , ప్రభుత్వానికి కరాకండిగా తేల్చి చెప్పారు 11-04-2025 న జరగవలసిన డిగ్రీ,థియరీ పరీక్షలు బహిష్క రిస్తున్నామని,మహాత్మా గాంధీ యూనివర్సిటి పరిధిలో జరగవలసిన,1వ,3వ,5వ సప్లమెంటరీ పరీక్షలు మరియు 2వ,4వ,6వ, రెగ్యులర్ పరీక్షలను కూడ బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# బార్ అసోసియేషన్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి





**కోదాడ టౌన్, ఏప్రిల్ 10 ( ప్రజా జ్యోతి):** కోదాడ బార్ అసోసియేషన్ కు నేడు జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు తెలిపారు. అధ్యక్ష స్థానానికి పోటీలో ఉన్న నాళం రాజయ్య బార్ అసోసియేషన్ మంచిని కోరి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి కి అనుకూలంగా మద్దతు తెలుపుతూ పోటీ నుంచి ఉపసంహరించుకున్నారు. బార్ కౌన్సిల్ నియమావళి ప్రకారం అధ్యక్ష స్థానానికి ఈసీ నెంబర్ నాలుగుకు ఎన్నికలు జరపనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ సాయంత్రం నాలుగు గంటలకు ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. మొత్తం 104 మంది న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారులు మంద వెంకటేశ్వర్లు మాధవరపు రామకృష్ణాలు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని వాళ్ళు వేలాది మంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నారని మరి వారందరికీ ఎందుకు రేషన్ కార్డులు అందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు కొందరికి అందడం కొందరికి అందకపోవడం చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, సామ జంగారెడ్డి, కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ ఉయ్యాల నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 010(ప్రజాజ్యోతి):**సీనియర్ పాత్రికేయులు, మెట్రో దినపత్రిక జిల్లా ప్రతినిధి,ఉయ్యాల నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో గురువారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించార ు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మాట్లా డారు.దశాబ్ద కాలం పైగా పత్రికా రంగంలో తన కంటూ ప్రత్యేక గుర్తింపు ను సంపాదించుకున్నారని అన్నారు.విశ్లేషణాత్మక కథనాలు అందిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా వార్తలు అందిస్తున్నారని తెలిపారు.భగవంతు డు ఆయు రారోగ్యాలు కల్పించాలని,మరెన్నో పుట్టినరోజు వేడుకలు నిజరుపుకో వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు బంటు కృష్ణ, రాపర్తి మహేష్,కొండ శ్రీనివాస్ రావు,బచ్చు పురుషోత్తం,అయినాల శ్రీనివాస్ ,కొండ్లె కృష్ణయ్య,పి,మల్లి ఖార్జున్,దుర్గం బాలు,తండు వెంకటేష్ గౌడ్,దోసపాటి అజయ్ కుమార్,వల్దాస్ శంకర్,ప్రైమ్ నైన్ ప్రవీణ్,జి, ప్రభాకర్,ఎస్ ఎన్ 9పాషా,టిపి టి ఎల్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె, నరసింహారావు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్, సురేందర్,ఉయ్యాల నేహ శ్రీ,చంద్ర మౌళి, తదితరులు పాల్గొన్నారు

# రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది

**ఎస్సీ వర్గీకరణ,బీసీల రిజర్వేషన్ల పెంపు,సన్న బియ్యం పంపిణీ నిర్ణయాలు చరిత్రాత్మకం.**
**ముత్తినేని వీరయ్య. వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్.**



**నడిగూడెం, ఏప్రిల్ 10, ప్రజా జ్యోతి:**భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు.గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారి ప్రయత్నాలను తిప్పి తిప్పి కొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామ గ్రామాన రాజ్యాంగం కల్పిస్తున్న హక్కులపై పాదయాత్రలు చేస్తూ విస్తృత ప్రచారం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో అనేక సంక్షేమ పథకాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు రిక్రూట్మెంట్, మహిళల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతూ సంక్షేమ పాలన కొనసాగిస్తుందని , దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని ఎస్సీల వర్గీకరణ అమలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు తీర్మానం, పేద ప్రజలు మూడు పూటలా అన్నం తినేందుకు సన్న బియ్యం పంపిణీ లాంటి బృహత్తర పథకాలు అమలు చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెల్లుతుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని కోరారు. అనంతరం కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఏఎంసీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ లను మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి పార్టీ నాయకులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దేవపత్తిని రమేష్ ప్రసాద్, బడేటి వెంకటేశ్వర్లు, రామిని విజయవర్ధన్ రెడ్డి, దున్నా శ్రీనివాస్, గడ్డం మల్లేష్ యాదవ్, గుజ్జ ఆంజనేయులు, పల్లా వెంకటరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటరెడ్డి, నలమాద వీరబాబు, భారీ వెంకన్న, నూకపంగు వెంకటేశ్వర్లు,దున్నా రాజు,లంజపల్లి సైదులు, పల్లపు గోపాల్, శ్రీరాముల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**హాలియా,ఏప్రిల్10(ప్రజా జ్యోతి)** హాలియా మున్సిపాలిటీకి చెందిన ఇబ్రహీంపేట గ్రామంలో ఐదుగురు వ్యక్తులకు సీఎం సహాయనిది చెక్కులను మాజీ మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి గురువారం ఇబ్రహీం పేట లో అందజేశారు.పిల్లి సైదులు రూ.60,000 లు,అనుముల చిన్న ముసలయ్య రూ.20,000 లు, రుద్రాక్షి వెంకటమ్మ రూ.60,000 లు, ఈగల సౌజన్య రూ 27,000 లు, రేఖ ధనలక్ష్మి కి రూ.27,000 ల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఆర్థికంగా వెనుకబడి చికిత్స కోసం ఇబ్బందులు పడే ప్రతి పేదవారిని దృష్టిలో పెట్టుకుని పార్టీలకతీతంగా సీఎం సహాయనిది అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎం.డి అక్బర్ ఖాన్,గ్రామ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాపల పెద్ద వెంకన్న,ఈగల రాములు,నాదెండ్ల అంజి,లింగాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 13 ట్యాంక్ బండ్ పై జరిగే వక్ఫ్ బచావో మార్చ్ ను విజయవంతం చేయండి

### -టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ,( తాహెర్)



**భువనగిరి,ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** ఈనెల,13న హైదరాబా దులోని ట్యాంక్ బండ్ వద్ద జరిగే వక్ఫ్,బచావో మార్చ్ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ టీపీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీఉద్దీన్ గౌరీ,( తాహెర్) కోరారు.వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని, కేంద్ర తెచ్చిన వక్ఫ్ చట్టాన్ని వ్యతి రేకరిస్తూ ముస్లింల మనోభా వాలను దెబ్బతీసే విధంగా, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు దేశంలో మెజార్టీ ప్రజలు ఈ చట్టాన్ని వ్యతిరేకి స్తున్నప్పటికీ పార్లమెంట్లో తమకు మెజార్టీ ఉందని బిల్లును పాస్ చేసుకున్నారని విమర్శించారు.బిల్లుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ చివరి వరకు పోరాటం చేసిందని మెజార్టీ లేకపోవడంతో బిల్లు పాస్ అయిందని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు బిల్లు రద్దు కోసం న్యాయస్థానం ద్వారా న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ముస్లిం మైనార్టీల అభిప్రాయాలు తెలుసుకోకుండానే బిల్లు పాస్ చేసుకున్నారని దీనిపై మెజార్టీ హిందువులు కూడా వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు.బిజెపి ప్రభుత్వం కావాలని ముస్లింలకు సంబంధించిన ఆస్తులను కాజేసేందుకు,కుట్ర పన్నిదని ఆరోపించారు. వక్ఫ్ బిల్లు అందరి సమస్యని దీనిపై కుల మతాలకతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ బిల్లు అమలు కాకుండా పోరాటాల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. బిల్లు కు వ్యతిరేకంగా ఈనెల 13న హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై పెద్ద ఎత్తున వక్ఫ్ మార్చ్ నిర్వహిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా ముస్లింలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక శ్రీమంతాలు





**చిట్యాల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలము వెలిమినేడు, బొంగోని చెరువు గ్రామంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు ఆరు నెలల పూర్తయిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ పాల్గొని మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రామ ఖ్యత గురించి వివరించడం జరిగింది. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువ ఓలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్యలక్ష్మీ భోజనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ సిస్టర్ నాగమణి అంగన్వాడీ టీచర్లు రేణుక,అండాలు,పద్మ,ధనలక్ష్మి,యాదమ్మ పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలు తగ్గించాలి: నారి ఐలయ్య



**చిట్యాల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)** పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం నాడు తాళ్లవెళ్ల గ్రామంలో జరుగుతు న్న ఉపాధి హామీ పనుల ను పరిశీలించి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లపై 50 రూపాయలు పెట్రోల్ డీజిల్ ఎక్సైజ్ రెండు రూపాయలను పెంచడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర౦మంలో కత్తుల లింగస్వామి నకరికంటి రాములు,ఎల్లయ్య, పద్మ, అంజమ్మ, శారద,నాగలక్ష్మి బత్తుల పద్మ,గోపగోని కవిత, పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

### -నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

### - ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**హాలియా,ఏప్రిల్10(ప్రజా జ్యోతి) :**ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరు ఆందోళన చెందవద్దని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన మండలంలోని కొరివేని గూడెం గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవానికి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీ గా అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుక ోని అభివృద్ధి చెందాలన్నారు.కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,చింతల చంద్రారెడ్డి,ఎడవల్లి నరేందర్ రెడ్డి,పసునూరు కిరణ్ రెడ్డి,దేవ తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,సాగర్ రెడ్డి,కుందూరు రాజేందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ,గుర్రం అమరేందర్ రెడ్డి,వెంకట రసింహారెడ్డి,వెంకటరమణారెడ్డి, పేర్ల రవి,నరసింహ,లక్ష్మయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.

### వేపూరి తిరుపతమ్మ సుదీర్

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్



**నడిగూడెం, ఏప్రిల్ 10 ,ప్రజా జ్యోతి:** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. గురువారం మండలంలోని నడిగూడెం, నారాయణపురం, రత్నవరం గ్రామాలలో పిఎసిఎస్, ప్రభుత్వ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకుని నాణ్యమైన ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న కింటాకు 500 రూపాయల బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్నా దేవబత్తిని రమేష్ ప్రసాద్,దున్నా శ్రీనివాస్, గడ్డం మల్లేష్ యాదవ్,వినయ్ వర్ధన్ బాబు,శెట్టి సతీష్, గుండు మహీందర్ గౌడ్,వట్టికూటి గురునాథం,భారీ వెంకన్న,బొడ్డు గోవర్ధన్, వేల్పుల సోమయ్య,కంభంపాటి శ్రీనివాస్, లంజపల్లి సైదులు,ఎలక వెంకటరెడ్డి,సుధీర్ రెడ్డి, శ్రీను,డైరెక్టర్ల వెంకటరెడ్డి,సుధాకర్ రెడ్డి,బొందయ్య,ఏపిఎం రామలక్ష్మి,ఆర్ఐ గోపాల్ రావు,సిఈఓ కిరణ్,పంచాయతీ కార్యదర్శి పృద్వి,ఐకెపి సిబ్బంది జ్యోతి, మంజుల,భవాని, దుర్గాప్రసాద్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

### ఏప్రిల్ 27న వరంగల్లో జరిగే బీఆర్ఎస్ సభ విజయవంతం చేయాలి

### రానున్న రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్ దే....

### పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం

### మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**నాంపల్లి,ఏప్రిల్,10(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 15 నెలల నుండి ప్రజలను మోసాలకు గురి చేస్తూ, ఏ సంక్షేమ కార్యక్రమం పూర్తిగా అమలు చేయకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో వీటన్నింటిని క్రోడీకరించి కాంగ్రెస్ పార్టీపై సింహ గర్జన పూరించే విధంగా భారత రాష్ట్ర సమితి అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ ఏప్రిల్ 27న నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి నాంపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని, రానున్న రోజుల్లో అధికారం మళ్లీ మనదే అని ధీమా వ్యక్తం చేస్తు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు శ్రీమతి పాల్వాయి స్రవంతి, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### - హుజూర్ నగర మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



**హుజూర్ నగర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరంలాగా ఉపయోగపడుతుందని హుజూర్ నగర మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని 25వ వార్డ్ సీతారాం నగర్ కు సంబంధించిన పోశబోయిన రాజేష్ గత సంవత్సరం జరిగిన సర్జరీకి సంబంధించిన 24,000 రూపాయలు చెక్ ను గురువారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాసంలో హుజూర్ నగర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సులువచంద్రశేఖర్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటైన 2023 డిసెంబర్ 7వ తేదీ నుండి ఈరోజు వరకు తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ పొందిన లబ్ధిదారులు గల నియోజకవర్గంగా హుజూర్ నగర్ మొదటి స్థానంలో ఉన్నదని, తెలంగాణ రాష్ట్రంలో ఈమధ్య జరిగిన సర్వే లో అభివృద్ధిలో 119 నియోజకవర్గాల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి తొమ్మిదవ స్థానంలో ఉన్నారని, రాష్ట్రంలో కీలక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న హుజూర్ నగర్ నియోజకవర్గము మీద ప్రత్యేక శ్రద్ధ చూపి ఇక్కడ ప్రజల గురించి, నియోజకవర్గ అభివృద్ధి గురించి నిత్యం ఆలోచనలు, ప్రణాళికలు రచిస్తూనే ఉంటారని, రాబోయే రోజుల్లో హుజూర్ నగర్ మరింత అభివృద్ధి చెందనున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుపాటి బాబురావు, పిల్లి శివ, దగ్గుపాటి రమేష్ , పోశబోయిన.శ్రీనువాస్ , పోశబోయిన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేకి నరేంద్ర మోడీని సాగనంపాలి

### -ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు



**హుజూర్ నగర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** కార్మిక వ్యతిరేకి నరేంద్ర మోడీని సాగనంపాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం హుజూర్ నగర్ మండల మహాసభ మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో కార్మిక శక్తిని నిర్వీర్యం చేస్తున్న కార్మిక బద్ధ శత్రువు నరేంద్ర మోడీని ఇంటికి సాగనంపాల్సిన టైమ్స్ ఆసన్నమైందని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక విరోధి ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తున్న మతతత్వ పార్టీని సమాధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని నిర్మాణ రంగంలో కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాల హక్కులను కాలరోస్తూ పని గంటల విధానం పెంచుతూ కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి ఈ ప్రభుత్వం అనేక ఆంక్షల పెడుతూ కాలయాపన చేస్తూ కార్మికుల ఇబ్బందులు గురిచేస్తుందని ఒక కార్మికుడు తాను సంక్షేమ బోర్డులో చేరాలని గాని, రెన్యువల్ చేసుకోవాలన్న గాని నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల నుంచి బయట పడాలంటే పోరాటాల శరణ్యం అని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు పెళ్లి కానుక 30వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని, డెలివరీ కేసుని 50 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభకు జెట్టి ప్రసాద్ అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, ప్రాంతీయ గౌరవాధ్యక్షులు ఇందిరాల వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ముడుసు పాపారావు, కామన్ నవీన్, ఎం వెంకటేశ్వర్లు, పాలడుగు రాజు, శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు ముడుసు పాపారావు, ఉపాధ్యక్షులు దగ్గుపాటి సత్యానందం, భారతం చిన్న పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కామల్ల ఆనంద్, బండి భాస్కర్, శ్యాంసన్, కోశాధికారి బొప్పన రాజు, కమిటీ సభ్యులు దాసరి వీరస్వామి, జక్కుల రమణ, చింతిరాల శ్రీను, చింతమల్ల ఎంకన్న, చిన్న పొంగు, పుల్లయ్య జానపాటి, అచ్చయ్య తదితరులను ఎన్నుకున్నారు.

# ధాన్యానికి మద్దతు ధర ఇప్పించడంలో పాలకులు విఫలం

### ట్రంపు సుంకాలు, దేశంలో గ్యాస్ ధరలతో ప్రజలకు మరింత కష్టాలు

### ఆరు గ్యారెంటీలకు గ్యారంటీ లేకుండాపోయింది

### - మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 10, ( ప్రజాజ్యోతి ):** రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధరఇప్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి పండించిన పంటలకు కనీసం మద్దతు ధర కూడా ఇప్పించలేకపో తున్నారని దీనివల్ల రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మిల్లుల వద్ద ధాన్యాన్ని అమ్ముకునేందుకు వెళ్లిన రైతులకు అనేక రకాలుగా మోసం చేస్తున్నారని వాటిని అరికట్టాల్సిన అధికారులు పర్యవేక్షించుకోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం ఐకెపి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన రైతులు అక్కడ ధాన్యాన్ని అమ్ముకోవడం లేదని మిల్లులకే ఎక్కువగా ధాన్యం అమ్ముకుంటున్నారని మిల్లుల్లో అమ్ముకున్న ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అప్పుడే రైతులకు కనీసం మద్దతు ధర అందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరన్నర కావొస్తుందని రెండు సీజన్లు దాటిపోయాయని కనీసం రైతు భరోసా ఇవ్వలేదని ఆరోపించారు. వచ్చే సీజన్ నాటికైనా పాతవి కలిపి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ ఇంకా పదివేల కోట్ల పెండింగ్ ఉందని వెంటనే విడుదల చేసి అందరికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై భారం పడిందని ఆరోపించారు. చమురు ధరలు తగ్గిన గ్యాస్ ధరలు పెంచడం సరైనది కాదన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు గ్యారెంటీగా అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల విషయం గ్రామాలను మోడల్ గా ప్రకటించిన ఆ ఇండ్లు పురోగతి కావడం లేదన్నారు. ట్రంపు సుంకాలు, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలతో ప్రజల జీవన కష్టాలు మరింతగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టి సామాన్యులకు అందుబాటులో నిత్యవసర వస్తువులు ఉండే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డీ.మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు ఏం.రవినాయక్, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, ఎండి.అంజద్, నాయకులు పాదురీ గోవర్ధనా, ఉన్న వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రామారావు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం



**నాంపల్లి ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** మండలంలోని రాందాస్ తండా గ్రామానికి చెందిన వడిత్య రాజ్యానాయక్ అకాల మరణం చెందారు. గురువారం విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా బంజారా సేవ అధ్యక్షులు మెగావత్ నందా నాయక్, వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్ధిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెగావత్ రమేష్ నాయక్, పాండు నాయక్, మెగావత్ వినోద్, వడిత్య రమేష్ ,కృష్ణా నాయక్, లచ్చిరాం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫర్నిచర్ అందించిన పూర్వ విద్యార్థులు



**గరిడేపల్లి,ఏప్రిల్ 10,(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలం గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల పట్ల ఉన్న కృతజ్ఞతను చాటిచెప్పారు.పాఠశాల అవసరాల కోసం 15 ప్లాస్టిక్ కుర్చీలు విరాళంగా అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ చదివిన పాఠశాలకి సేవ చేయగలగడం గర్వకారణమని వారు తెలిపారు.పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల భాగస్వామ్యం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఉపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విధ్యార్ధులు పిన్నని ప్రవీణ్,వీరమల్ల సైదులు, బానోతు నాగులు,నెమ్మాది వెంకన్న, ఉపాధ్యా యులు రామ్ రెడ్డి, కృష్ణ, అర్జున్, కృష్ణవేణి,పరంజ్యోతి, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి)** ఉప్పలపాడు ఆకుల ముత్యం గౌడ్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు ముత్యం గౌడ్ పదవ తరగతి మిత్రుల సహకారంతో 22,500 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సునీత భాస్కర్ వీరస్వామి సత్యనరాయణ యాదగిరి రమేష్ అశోక్ అరుణ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే ఆసుపత్రి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**భువనగిరి,ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి)** ఆర్కే ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్,రాజ్ కుమార్,కూతురు చావా ఆకృతి,పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణంలోని పహాడినగర్ లో ఉన్న ఆర్కే ఆస్పత్రి,వద్ద ఎండ తీవ్రత దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చిన్నప్పటినుండి తమ పిల్లలకు సేవా కార్యక్రమాలు నిర్వహించేలా,పేద ప్రజలకు తోడ్పాటు అందించేలా తీర్చిదిద్దాలనే సంకల్పంతో,చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## సంపూర్ణ పోషణ కోసం పోషణ పక్షోత్సవం



**హుజూర్ నగర్, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):** గర్భిణీ స్త్రీలు, తల్లులు , పిల్లలకు సమగ్ర అభివృద్ధి తగినంత పోషకాహారాన్ని నిర్ధారించడం పోషణ పక్షోత్సవ లక్ష్యమని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ అన్నారు. గురువారం హుజూర్ నగర్ లోని 7వ సెంటర్ తిలక్ నగర్ లో నిర్వహించిన పోషణ పక్షోత్సవం కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో ఎదుగుదల లోపం, పోషకాహార లోపం, రక్తహీనత, తక్కువ బరువుతో జనన శిశువుల స్థాయిని తగ్గించడానికి ఈ కార్యక్రమం ఉపకరిస్తుందన్నారు. అనంతరం చేతులు శుభ్రపరచుకుని విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరాల రామకృష్ణ, అంగన్వాడి టీచర్ రేణుక, రాణి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రి హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం



**వలిగొండ ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని నాగారంలో గురువారం స్థానిక మత్స్యాద్రి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సుమారుగా 100 మంది రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశ్విని, డాక్టర్ సాయికుమార్, ఆసుపత్రి మేనేజర్ పసుల సుధాకర్, నరసింహా చారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి




**వలిగొండ ఏప్రిల్ 10 ప్రజాజ్యోతి న్యూస్:** బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని గోకారంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాల లో భాగంగా బూత్ అధ్యక్షులతో కలిసి గావ్ చలో కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించి ఆ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల సందర్శించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ను ప్రజలకు వివరించి పారి బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుపొందే విదంగా కార్యకర్త లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఏలే చెంద్రశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, బోళ్ల సుదర్శన్, దంతూరి సత్తయ్య, కందుల తానీషా, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, మంద నర్సింహా, లోడే లింగ స్వామీ, మారోజు అనిల్, వెంకటేశం, నాగరాజు రాంచెంద్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూరు ఎంపిడివో రమేష్ ను పలువురు సన్మానం



**నిడమనూరు ,ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):** నిడమనూరు ఎంపీడీవో కార్యాలయంలో నిడమనూరు మండలం పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో భువనగిరి రమేష్ గత వారం రోజుల క్రితం ఎంపిడివో గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కార్యాలయంలో ఎంపీడీవో భువనగిరి రమేష్ ను గురువారం మాజీ ఎంపీటీసీల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సలహాదారుడు బొల్లం రవి ,ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు యాదయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం పాషా, ఎంపిటిసిలు నరేందర్. ,రమేష్, సంతోష్,వెంకన్న, తదితరులు,పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ట్రైకార్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**- సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్**

**చివ్వెంల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** పెండింగ్ లో ఉన్న 219 కోట్ల గిరిజన ట్రైకర్ బడ్జెట్ను ను వెంటనే విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని నిలదీయడానికి హైదరాబాద్ బయలుదేరుతున్న సేవాలాల్ సేన నాయకులను ముందస్తు అరెస్టు చేయడం నీ తీవ్రంగా ఖండిస్తున్నాం ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని గిరిజన సంఘాలు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలుపకతప్పదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య నాగు నాయక్ సూర్యాపేట జిల్లా సేవాలాల్ సేన అధికార ప్రతినిధి ధరావత్ శివరాం నాయక్,రమేష్ నాయక్, అఖిల్ నాయక్, రాయుడు నాయక్,నాగేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీశ్రీశ్రీ చాంపులాల్ జాతర మహోత్సవం

**-గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ చంపులాల్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**

**- తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



**చివ్వెంల ఏప్రిల్ 10(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలోని లక్ష్మీ నాయక్ తండ పరిధిలోని గుడి తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ చాంపులాల్ మహారాజ్ పండుగ మహోత్సవం స్థానిక గుడి వద్ద గిరిజన సంప్రదాయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా శ్రీశ్రీశ్రీ చంపులాల్ జయంతి ఉత్సవాల్లో భక్తులు వారి మొక్కలను చెల్లించుకొని వేలాదిమంది ప్రజలతో కలసి డప్పు చప్పులతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఈ జాతర వేడుకలో దేవుని వేడుకొని మొక్కలు చెల్లించుకొని ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన చంపులాల్ 150 సంవత్సరాలు చరిత్ర కలిగిన దేవుడి గుడికి అభివృద్ధికి నిధులను పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ నుండి ప్రభుత్వం తరఫున కోటి రూపాయలు మంజూరు చేయించి సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్,ముదిరెడ్డి రమణారెడ్డి,మాజీ కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్,వల్దాసు దేవేందర్,నాయకులు యాట ఉపేందర్,సైదిరెడ్డి,పిల్లల రమేష్ నాయుడు,ధర్మానాయక్,చివ్వెంల మండల కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవీందర్ నాయక్,మోహన్ నాయక్,అనిల్ నాయక్,నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి - ఒంటెద్దు నర్సింహా రెడ్డి

## బిఆర్ఎస్ మండల నాయకుల సమావేశం



**చింతలపాలెం, ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి) :** వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న రజతోత్సవ సభను ప్రతిష్టాత్మకంగా విజయవంతం చేయాలని హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు. చింతలపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మధిర సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన గురువారం మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒంటెద్దు నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు మరువలేనివని, ఆ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త చైతన్యవంతంగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ సభలో పాల్గొనాలన్నారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిగా చూడాలంటే బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**నాంపల్లి,ఏప్రిల్10(ప్రజాజ్యోతి):** మండలంలోని రాందాస్ తండా కి చెందిన వడిత్య రాజ్యానాయక్ అకాల మరణం చెందారు గురువారం విషయం తెలుసుకున్న నాంపల్లి తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు ఏవి రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ నీలా రవి నాయక్, యువత వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం జెడ్పిటిసి,మాజీ సర్పంచ్ చెరో రూ.10 వేలు, స్థానిక యువత కలిసి రూ.30వేలు మొత్తం రూ.50వేలు జిల్లా బంజారా సేవా అధ్యక్షులు మెగావత్ నందా నాయక్, స్థానిక యువత చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రవి,రమేష్, సర్దార్, పాండు, మెగావత్ వినోద్, వడిత్య రమేష్ ,కృష్ణా, లచ్చిరాం, శ్రీను, తావుర్య, దిప్లా, గోపాల్, బాలాజీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పాలకులు సల్లంగుండా... సన్నబియ్యం తో కడుపు నింపుతుర్రు....!

## హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

## వారితో కల్సి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సి శంకర్ నాయక్ లు



**మిర్యాలగూడ,ఏప్రిల్ 10, ( ప్రజాజ్యోతి ):-** పాలకులు సల్లంగుండా... సన్న బియ్యం అందించి కడుపు నిండా తినేలా చేస్తున్రు.. అంటూ గ్రామాల్లో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు నిరుపేదల కడుపు నింపేందుక ు తీసుకొచ్చిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడఎమ్మెల్యే  బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లు గురువారం మిర్యాలగూడ పట్టణంలోని పలు చోట్ల సన్నబియ్యం లబ్ధి దారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూసన్నబియ్యం ఎలా ఉందని అడగడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తూ గతంలో దొడ్డు బియ్యం తినలేకపోయే వాళ్ళం కానీ ఇప్పుడు సన్నబియ్యంతో కడుపు నిండా తింటున్నామని సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం అని, ఎక్కడికి వెళ్ళినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతు న్నారన్నారు.సన్నబియ్యంతో ప్రతిఒక్కరూ కడుపు నిండా తృప్తిగా తింటున్నా మని చెప్పుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం గడిచిన ఏడాదిన్నర కాలంలోనే ఎన్నో హామీలను అమలు చేసి ప్రజా పాలన అందిస్తూ ప్రజల ప్రశంశలు అందుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాయకులు బండీ యాదగిరిరెడ్డి, చల్లా వెంకన్న, వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ఘనంగా పాటల వెంకన్న జన్మదిన వేడుకలు..



**చండూరు.ఏప్రిల్ 10 (ప్రజాజ్యోతి):** నల్గొండ బార్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యదర్శి, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన (పాటల)వెంకన్న చండూరులో గురువారం ఘనంగా నిర్వహించారు. జన్మదినంతోపాటు   ఇటీవల నల్గొండ బార్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా  టీయూడబ్ల్యూజే నాయకులు ఆయనను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నపర్తి శేఖర్,యాత్తపు మధుసూదన్ రావు,పట్టణ అధ్యక్షుడు కొత్త పాటి సతీష్, ఉజ్జిని అనిల్ రావు, బొడ్డు సతీష్, ఇడికోజు నాగరాజు, సంగెపు మల్లికార్జున్,టియుడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు కేసాని శ్రీధర్ రెడ్డి, నియోజక వర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, ఎలక్ట్రానిక్ మీడియా నియోజవర్గ అధ్యక్షుడు ఎరుకల వంశీకృష్ణ,కాషామళ్ళ అనిల్, కన్నెబోయిన నాగరాజు,  పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా చూడాలి

## నాంపల్లి లోని జేడీ కార్యాలయంలో విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 10,( ప్రజాజ్యోతి ):**వేసవి సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఉండేలా చూడాలని కోరుతూ గురువారం నాంపల్లి లోని జేడీ కార్యాలయంలో విజ్ఞప్తి చేశారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ .ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులు చదువుల పట్ల విసుగు చెందే అవకాశం ఉంది, అంతేకాకుండా ఆత్మహత్యలు చేసుకునే ఉంది కాబట్టి వేసవి సెలవులను విద్యార్థుల విశ్రాంతి కోసం,సరదా కోసం ఉపయోగపడేలా ఉండాలి.ఇప్పటికే హైదరాబాద్ లోని కార్పొరేట్ స్కూల్స్ తొమ్మిదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులను జైళ్లో బంధించినట్లు బధించి బలవంతంగా ఇబ్బందులు పేడుతున్నారని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రవి కిరణ్ ఉన్నారు.

# పూర్వ ప్రాధమిక పాఠశాలలుగా మారనున్న అంగన్వాడిలు

## - సిడిపిఓ ఆర్.మమత



**మిర్యాలగూడ, ఏప్రిల్10, ( ప్రజాజ్యోతి ):-** సమగ్ర  మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోనీ అన్ని అంగన్వాడీ కేంద్రాలు ఇక నుండి పూర్వ ప్రాధమిక పాఠశాలలు(ప్రీ ప్రైమరీ స్కూల్స్) గా మారనున్నాయి. తొలుత మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లోనే పూర్వ ప్రాధమిక విద్య (ప్రీ ప్రైమరీఎద్యుకేషన్) అందించనున్నాయని సిడి పి ఓ రేఖల మమత తెలిపారు. గురువారం స్థానికంగా మాట్లాడుతూ మెటీరియల్ సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం అందించింది. అయితే జాతీయ విద్యావిధానంలో భాగంగా అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ ఎద్యుకేషన్ తప్పని సరి అని పేర్కొనడంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి - పూర్వ ప్రాధమిక పాఠశాలలుగా పేర్ల బోర్డులను తయారు చేసి ఆయా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ ప్రాజెక్టులకు పంపించారు. మండలాల్లో, పట్టణాల్లో ఉన్న అంగన్వా డి కేంద్రాల గ్రామాల పేర్లు ముద్రించి పంపారు. వీటిని ఎప్పుడు అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చెస్తారని మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతను ప్రశ్నించగా త్వరలో ఏర్పాటు చేస్తామని వివరించారు.మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడి కేంద్రాల్లో బోర్డులు ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. అన్ని కేంద్రాల్లో ముందస్తు ప్రాధమిక విద్య తప్పనిసరిగాఅందస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల భవనాల గోడలపై పూర్వ ప్రాధమిక పాఠశాల ల బోర్డులు ఏర్పాటు చేస్తామని ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ తెలిపారు.

# మరమ్మత్తుల కారణంగా నేడు దామరచర్లలో విద్యుత్ అంతరాయం

**దామరచర్ల, ఏప్రిల్ 10,( ప్రజాజ్యోతి )** నేడు 11వ తేది శుక్రవారం నాడు ఉదయం 06 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ ఎం డి అబ్దుల్లా అబీబ్ గురువారం తెలిపారు. దామరచర్ల సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ మరియు కొత్త పవర్ ట్రాన్స్ఫార్మర్ ల ఏర్పాటు పనులు చేస్తున్నారని కావున దామరచర్ల టౌన్ ఫీడర్, నర్సాపురం ఫీడర్, బొత్తల పాలెం ఫీడర్, వాచ్యతండా జిపి ఫీడర్, వాడపల్లి ఫీడర్, దామరచర్ల ఏజీయల్ ఫీడర్,దామరచర్ల లిఫ్ట్ ఫీడర్, టీవీ గూడెం ఏజి ఎల్ ఫీడర్ ల కింద ఉన్న గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఈ అంతరాయానికి ప్రజలు  సహకరించవలసిందిగా కోరారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,ఏప్రిల్10(ప్రజా జ్యోతి) :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.గురువారం అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి, కొరివేని గూడెం,పేరూరు, చలమారెడ్డి గూడెం,పాలెం, చింతగూడెం,అనుముల గ్రామాలలో ఐకెపి పిపిసి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు తేమ కలిగిన ధాన్యాన్ని శుభ్రపరచుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే మద్దతు ధరతో పాటు సన్న రకం దాన్యానికి రూ.500 ల బోనస్ కూడా పొందవచ్చని చెప్పారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని  కోరారు.కార్యక్రమంలో జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,ఎడవల్లి నరేందర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, చింతల చంద్రారెడ్డి,కుందూరు రాజేందర్ రెడ్డి,డిఆర్డి ఎ  పిడి శేఖర్ రెడ్డి,తాహాసిల్దార్ రఘు,అలుగుల రమణారెడ్డి,ఉడుతూరు



జయమ్మ, మార్కెట్ డైరెక్టర్ రఘుపతి రెడ్డి,ఉడుతూరు భాస్కర్ రెడ్డి, పిల్లి.ఆంజనేయులు,వెంపటి శ్రీనివాస్,మజహర్ మోహినుద్దీన్, బూడిద విజయ్,బూడిద కోటమ్మ, నాగయ్య,ఏపీఎం కళావతి,ఏఈఓ నాగయ్య,ఏడిఏ వెంకట రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ దారా శ్రీనివాస్ మృతి బాధాకరం

**- తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు**

**- ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్**



**మునగాల ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):-** మునగాల మండలకేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎం.పీ.ఓ గావిధులు నిర్వహిస్తున్న దారా శ్రీనివాస్, ఇటీవల కాలంలో గుండెపోటుతో తో విదినిర్వాహణలో మృతి చెందారు,వారి జ్ఞాపకార్థ కూడిక కోదాడలోని శ్రీమన్నారాయణ కాలనీలో వారినివాసంలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమానికి హాజరైన మునగాల మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ . దారా శ్రీనివాస్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు,ఈసందర్భంగా వారికుటుంబసభ్యులకు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని,వారినిఓదార్చారు, ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు,ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, రెవిన్యూఇన్స్పెక్టర్ ఎన్ రామారావు,తిప్పని ఆంజనేయులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు టి. చంద్రశేఖర్, పచ్చిపాల వెంకటేశ్వర్లు,దొంగరి సైదులు,కంప్యూటర్ ఆపరేటర్ మొలుగూరి రమేష్,ఎమ్మార్పీఎస్ %ಡ%ఎం.ఎస్.పి.జిల్లాప్రధాన కార్యదర్శిలు కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు,లంజపల్లి శ్రీను, కత్తి శ్రీను, కత్తి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను నాణ్యతతో వేయాలి

**-పంచాయతీరాజ్ ఏఈ వసంత**





**మునగాల ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):-**కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో ఎన్ఎస్పీ కెనాల్ నుండి కాలనీ వరకు నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను పంచాయతీరాజ్ ఏఈ వసంత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసి రోడ్లను నాణ్యతతో వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట్ రెడ్డి, నర్రా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు బాదే ఎర్రయ్య, రాం పంగు సైదులు, తాళ్లపాక బ్రహ్మం, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను, కందుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘ విద్రోహులు, నేరగాళ్ళ పై నిరంతరం నిఘా

**- గాంధీనగర్ లో కార్డన్ సెర్చ్**

**- సరైన పత్రాలు లేని 56బైకు లు, 4ఆటోలు స్వాదీనం**

**- కె. రాజశేఖర్ రాజు**




**మిర్యాలగూడ, ఏప్రిల్ 10,( ప్రజాజ్యోతి ):**సంఘ విద్రోహులు, నెరగలపై నిరంతరం నిఘా ఉంటుందని అన్నారు మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ లో పోలీసుల కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు ,8మంది ఎస్ఐలు,75 మంది సిబ్బందితో సోదాలు జరిపారు. రౌడీ షీటర్లు, గతంలో నేరాలకు పాల్పడిన అనుమానితుల పిల్లలు అనువణువు గాలించారు.సరైన పత్రాలు లేని 56 బైకులు, నాలుగు ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బైకుల్లో కొన్నింటికి నెంబర్ ప్లేట్లు మార్చి ఉండటం పై లోతుగా విచారణ జరుగుతున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ వాహనాలు ఏదైనా నేరాలతో ప్రమేయం ఉందా అన్న విషయం కూడా క్షుణ్ణంగా విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅసాంఘిక కార్యక్రమాలకు అక్రమ దందాలకు, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. ఇక్కడే కాకుండా కార్డెన్ సెర్చ్ లు మిర్యాలగూడ డివిజన్ లో పలుచోట్ల త్వరలో నిర్వహిస్తామన్నారు. మిర్యాలగూడ డివిజన్ పరిధిలో సైలెన్సర్ లేకుండా వాహనాలు నడిపడం, సరైన ధ్రువీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపటం, బైక్ రేసింగ్ లకు పాల్పడటం వంటి చట్టవ్యతిరేకమైన పనులు చేస్తే కఠినచర్యలు తీసుకుంట ామన్నారు.ఎవరైనా సైలెన్సర్ లేకుండా అతి వేగంగా శబ్దంతో వాహనాలు నడిపినట్లు అయితే ప్రజలు వెంటనే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్ కి కాల్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని డిఎస్పి రాజశేఖర్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు సోమ నరసయ్య, పీఎన్ డి ప్రసాద్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# బాపూజీ, అంబేద్కర్ ల ఖ్యాతిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**- జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 10,( ప్రజాజ్యోతి ):** మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల ఖ్యాతిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే **బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ).** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మిర్యాలగూడ లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ విత్తనాల అభివృద్ధి సంస్థ చైర్మన్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని, మన జాతిపిత మహాత్మా గాంధీ ని అవమానిస్తుంది అని అన్నారు.మత పరమైన రాజకీయాలు చేస్తూ బడుగు బలహీన వర్గాలను అణచివేసే విధంగా వారి పాలన కొనసాగుతుంది అని అన్నారు.వారి అరాచక పాలనను ప్రజలకు తెలియజేస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ల ఖ్యాతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. మన భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతిఒక్కరం జై బాపు, జై భీమ్ జై సమిధాన్ నినాదాలతో ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల నాయకులు మాజీ ఎంపీపీ లు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు జడ్పీటీసీ లు, కౌన్సిలర్స్ ఇంచార్జ్ లు, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ, కిసాన్ సెల్, ఐ ఎన్ టి యు సి నాయకులు,కార్యకర్తలు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించాలంటూ ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ, ఏప్రిల్ 10,( ప్రజాజ్యోతి ):** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని గురువారం పట్టణంలోని భాగ్యనగర్ కాలని 13వ వార్డులో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో. మహిళలలు నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తానని చెప్తూ మరొకవైపు సిలిండర్ల ధరలను పెంచడం వలన మహిళలు సిలిండర్లపై వంటలు చేసే పరిస్థితి లేదు కట్టెల పొయ్యిపై వంటలు చేసే పరిస్థితి దాపురించిందని ఇకనైనా ప్రభుత్వా%శీ%. పెంచిన గ్యాస్ రేట్లను తగ్గించాలని లేని పక్షంలో మహిళలు అందరూ సంఘటితమై కేంద్ర ప్రభుత్వం. తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా పోరాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు జానకి సంధ్య. బి శాంతి బి అరుణ కే సుగుణమ్మ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

